హిందోళ - ఆది

హరిరసమ వి - హారీ సతు
నరసోయం మమ - శ్రమసంహారీ

దయానివృత - తను దారీ సం
శయాతిశయ - సంచారీ
కయావ్యజిత వి - కారీ
క్రియావిముఖ - కృపాణధారీ

సదా మిధ్యా - జ్ఞానీ సతు
మదాలి మతాభి - మానీ
తదాశ్రిత సం - ధానీ సతు
తదాతదా చిం - తాశయనాని

పరామృత సం - పాదీ
స్థిరానందా - స్వేదీ
వరాలాపవి - వాదిశ్రీ
తిరువేంకటగిరి - దివ్యవినోదీ

అన్నమాచార్యులు అందంగా చెక్కిన దశావతారశిల్పాలు అపూర్వ సాహితీ కళానల్పా లు. సంస్కృతంలో సంకీర్తనాచార్యులు సంతరించిన దశావతార సంకీర్తనమిది.

అతడు హరి. సరసుడు. (రసమే ఆహరి, రసమే బ్రహ్మ) నా శ్రమలను పోగొట్టేవాడు. గరుత్మంతునెక్కి విహరించేవాడు.

1. ఆ హరి దయాంబరతనుధారి. దయ అనే పాలుసుల చేత ఆవరింపబడిన శరీరం కలవాడు. (మీనావతారమని ధ్వని)

2. అతిశయించిన సంశయాలకు అందరాని సంచారము ఆ హరిది. అమృతోద్భవం సం దేహాస్పదమైనప్పుడు కూర్మమై అమృత లబ్ధికి కారకుడై సంశయాతీతంగా వర్తించిన వాడు. (కూర్మావతారం)

3. వికారాకారమైన వరాహమైనప్పుడు ఎంత ప్రయత్నించినా ఆ వికారాన్ని జయించలేక, వదిలించుకొనలేకపోయినవాడు అని చలోక్తి. (వరాహావతారం)

4. కత్తులకు బదులుగా గోళ్ళు అమరినందున పనిలేని కత్తులను ధరించినవాడు. (నర సింహావతారం)

5. దొంగవటువుగా అవతరించినవాడు. (వామనావతారం)

6. క్షత్రియులను సంహరించి, భ్రమరకీటన్యాయంగా ఆస్థానాలలో బ్రాహ్మణులను భూభర్త లుగా నొనర్చిన పరశురామావతారం.

7. శరణాగత రక్షణ ప్రతిజ్ఞా ధురీణుడైన శ్రీరాముని అవతారం.

8. అప్పుడప్పుడు (మద్యపు మత్తులో లేనప్పుడు) చింతాగ్రస్తుడయ్యే బలరాముడని ధ్వని.

9. పరమామృతమైన పర విషయ విద్యాబోధ జేసిన గీతా ప్రవక్త శ్రీకృష్ణావతారుడు.

10.శాశ్వతానంద ప్రతిష్ఠాపనకై శ్రమించిన కల్కి... శ్రుతగీత గానములచే విశేషంగా కీర్తింపబడ్డ ఆ హరి తిరువేంకటగిరిపై దివ్యమైన వినోదార్థం నెలకొనియున్నవాడు.